తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
07 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

## స్థానిక ఎన్నికల్లో... రేసుగుర్రం ఎవ్వరు ?



**వీపనగండ్ల, అక్టోబర్ 6 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ బిసి రిజర్వేషన్ల నేపథ్యంతో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈనెల 8వ తేదీన హైకోర్టు వెలువరించి నిర్ణయం మీద ఆధారపడిన స్థానిక ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి రాజకీయ పార్టీలలో ఆసక్తి రేపుతుంది. రిజర్వేషన్ల పైన హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు తమ బలాబలాలను నిరూపించుకోవడానికి కసరతులు మొదలుపెట్టారు. స్థానిక ఎన్నికలలో టికెట్ ఆశించి బరిలోకి దిగబోతున్న ఆశావాహులు ఇప్పటికే మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి స్థానిక ఎన్నికలలో మమ్మల్ని అభ్యర్థిగా గుర్తించాలని ఆశిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉంటే స్థానిక ఎన్నికలలో వారే గెలిచే అవకాశం ఉన్నందున ఆశావాహులు గట్టిగా టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు.

రాజకీయ పార్టీ ఎన్నికల గుర్తు లేకుండా స్థానిక ఎన్నికలలో ఎవరి బలం ఏంటో నిరూపించుకోవడానికి కొంచెం సమయం వేచి చూడాల్సిందే స్థానికులు అనుకుంటున్నారు. స్థానిక ఎన్నికలలో తమ బలం నిరూపించుకోవడానికి అధికార పక్షం ప్రజా సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, వరి ధాన్యానికి బోనస్, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు బ్యాంకు కోసం ప్రయత్నిస్తుంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ ప్రజలలో పోయిన నమ్మకాన్ని నిలబెట్టు కోవడానికి స్థానిక ఎన్నికలు ఒక మంచి అవకాశం అని విజయం కోసం కృషి చేస్తున్నారు. స్థానిక ఎన్నికలలో అవసరమైతే కొన్ని రాజకీయ పార్టీలు పొత్తుల కోసం సంసిద్ధంగా ఉన్నట్లు స్థానికులు అనుకుంటున్నారు.



## డీజీపీని కలిసిన మొగుళ్ళ రాజిరెడ్డి

**చేర్యాల అక్టోబర్ 06 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర డిజిపిగా ఇటీవల నియామకమైన శివధర్ రెడ్డిని ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పోలీసులు సహకరించాలని సూచించారు.

## వృధాగా మిషన్ భగీరథ నీరు



**రేవల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని కేశంపేట కొత్త తండాలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి చా లా రోజులుగా నీరు వృధాగా రోడ్డుపై పారు తుంది. ఈ విషయమై పలుమార్లు గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన సమస్య తీరడం లేదని తాండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. మీరు వృధాగా రోడ్డుపై పారి తండా లోకి వస్తుందని నీరు రావడం వలన తండా లో టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు వస్తున్నాయని తాండావాసులు అంటున్నారు.

**వృధాగా పారుతున్న నీరు (ఫైల్ ఫోటో)**

**రెండు రోజుల్లో పూర్తి చేస్తాం**
**- పంచాయతీ కార్యదర్శి పరుశరామ్.**

తండాలో పైపు లైను పగిలి రోడ్డుపై నీరు రావడం వాస్తవమేనని పైప్ లైన్ పైన సీసీ రోడ్డు ఉండడం వలన మరమ్మతులు చేసేం దుకు కొంత సమయం పట్టింది. రెండు రోజు ల్లో పైప్ లైన్ లీకేజీ లేకుండా పూర్తి చేస్తాం.



## శాలిపేటలో వ్యక్తి దారుణ హత్య

**చిన్నశంకరంపేట అక్టోబర్ 6 (జనం సాక్షి)**
శాలిపేటలో వ్యక్తి దారుణ హత్యకు గుర య్యాడు సోమవారం ఉదయం 10:30 గం టల ప్రాంతంలో ఉప్పరి యాదగిరి 45 సంవ త్సరాలు. ఉదయం తన ఇంటి ముందు హత్యకు గురైనట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని డి.ఎస్.పి నరేందర్ గౌడ్, రామయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, శంకరంపేట ఎస్సై నారాయణ తో పరిశీలించారు. మృతిచెందిన ఉప్పరి యాదగిరి పై గతంలో కేసులు ఉన్నాయ న్నారు. తన పాలివాళ్లు పాత కక్షలతో దుండగల చేత చంపినట్లు ఆనవాళ్లు ఉన్నట్లు తెలిపారు. త్వరలోనే నిందితులను కోర్టుకు రిమాండ్ చేస్తామని తెలిపారు.

## భవిష్యత్ వైద్యులు బాధ్యతతో నడుచుకోవాలి

### జూనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయడం ఒక తీవ్రమైన నేరం

### జిల్లా ఎస్పీ డి. జానకి




**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొత్తగా చేరిన ఎమ్‌బిబి యస్ 1వ సంవత్సరం విద్యార్థులు, వారి తల్లిదం డ్రుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమం, అలాగే సీనియర్ విద్యార్థుల కోసం యాంటీ ర్యాగిం గ్, మాదక ద్రవ్యాల అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి, హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ వైద్య విద్యార్థులు రేపటి సమాజానికి సేవ చేయబోయే వైద్యులు. మీరు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహ వాతావరణం, అల వాట్లపై ఎప్పటికప్పుడు దృష్టి ఉంచాలన్నారు. ఎస్పీ సీనియర్ విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడుతూ జూనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయడం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్య లు మీ విద్యాభవిష్యత్తు మీద చెడు మచ్చ వేస్తాయి. స్నేహ పూర్వక వాతావరణంలో జూనియర్లను ప్రోత్సహించాలి కానీ భయ పెట్టడం, అవమానించడం, హింసించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధించబడ్డాయి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండె ంట్ డాక్టర్ రమణ, అకడమిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిరణ్మయి, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్, వుమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్‌చార్జ్ రాఘవేందర్, కాలేజీ ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు, షీ టీమ్, ఏహెచ్‌టీయు కళా బృంద సభ్యులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అత్తను హతమార్చిన కోడలు

**- తిండికి, ఖర్చులకు డబ్బులు ఇవ్వమని అడిగినందుకు అత్తను చంపిన కోడలు**



**రేవల్లి,వనపర్తి క్రైమ్, అక్టోబర్ 06 (జనంసాక్షి)**
తిండికి, ఖర్చులకు డబ్బులు ఇవ్వమని అడిగి నందుకు కోడలు అత్తను చంపిన ఘటన రేవల్లి మండలంలో చోటుచేసుకుంది. వివ రాల మేరకతీు.. నాగపూర్ గ్రామానికి చెం దిన దొడ్డి ఎలమ్మ (75)కు నలుగురు కూతు ళ్లు, ఒక కొడుకు. ఈనెల 4వ తేదీన దొడ్డి ఎల్లమ్మ చనిపోవడంతో ఆదివారం మధ్యా హ్నం అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుండగా, స్నానం చేయించే సమయంలో ఎల్లమ్మ ఒంటిపై గాయాలు, బట్టలపై రక్తపు మరకలు కనిపించడంతో, గమనించిన బచ్చమ్మ ఆమె మరదలు బొగురమ్మను నిలదీయగా, మమ్మ ల్ని మందు గోలీలకు, తిండికి, ఖర్చులకు డబ్బులు ఇవ్వమని ఇబ్బందులకు గురి చేస్తు ందని, భరించలేకే ఎల్లమ్మ పీడ వదిలిం చుకోవాలనే ఉద్దేశంతో ఇనుప పెంకుతో తానే కొట్టి చంపానని అంగీకరించడంతో కూతురు యాలాల బచ్చమ్మ ఫిర్యాదు మేరకు ఆదివారం రాత్రి కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని వనపర్తి సీఐ కృష్ణయ్య, రేవల్లి మండల ఎస్సై రజిత చేరుకొని పరిశీలించారు.



# కారు, రెండు ఆటోలు ఢీ

**- ఒకరికి తీవ్ర గాయాలు**

**మిడ్జిల్ అక్టోబర్ 6 (జనం సాక్షి)**
కారు ఆటో ఢీకొనగా అదుపుతప్పిన కారు పక్కనే ఉన్న మరో ఆటోను ఢీకొనగా ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసు కుంది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా, ఊరుకొండ మండలం, రేవల్లి గ్రామానికి చెందిన గడ్డంపల్లి ప్రవీణ్ కుమార్ (47) కారులో వెల్జాల్ గ్రామం నుండి మిడ్జిల్ వైపు వస్తుండగా సోమవారం ఉదయం మిడ్జిల్ గ్రామ



శివారులో మహ బూబ్ నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, వాడియాల గ్రామానికి చెందిన ఆంజనేయులు గౌడ్ ఆటోను నిర్లక్ష్యంగా అతివేగంతో వచ్చి కారును ఢీకొట్టగా, అదుపు తప్పిన కారు పక్కనే ఆగి ఉన్న మరో ఆటోను ఢీకొట్టడంతో దాంట్లో ఉన్న డ్రైవర్ దాసరి అంజయ్య(38) గ్రామం కల్వకుర్తికు తీవ్ర గాయాలయ్యాయి. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన ఆంజనేయులు గౌడ్ మీద కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయండి

**- బిజెపి ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్**

**కృష్ణ, అక్టోబర్ 6 (జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరు మీద అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఇప్పటికీ ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చకుండా స్థానిక ఎలక్షన్లకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీని నాయకులను గల్లి గల్లిలో నిలదియాలని మాగనూర్ ఉమ్మడి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఏదైతే తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు మహా



లక్ష్మి పథకం కింద ప్రతి తెలంగాణ ఆడపడుచులకు 2వేల 5వందల రూపాయల ఆర్థికసాయం చేస్తానని చెప్పి ఇప్పటికి రెండు సంవత్స రాలు గడుస్తున్నా నెరవేర్చక పోవడం సిగ్గుచేటని అన్నారు. అదేవిదంగా చేయూత పతకం కింద పించిన్ దారులకు 4వేల రూపాయలు ఎటుపో యిందనీ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న గత ప్రభుత్వంలో అమలవుతున్న పింఛన్లు మాత్రమే ప్రస్తుతం అమలవుతున్నాయన్నారు. కావున తక్షణమే కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్‌లో ఏవైతే హామీ ఇచ్చిందో వాటి ప్రకారం పించిన్ దారులకు 4వేల రూపాయలను మంజూరు చేసిన తర్వాత స్థానిక ఎలక్షన్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. యువవికాసం విద్యా బరోసా కార్డు కింద విద్యార్థులకు 5లక్షల పరిమితితో విద్యార్థుల భరోసా కార్డు ఎటుపో యిందనీ. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలనికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు. విద్య బరోసా కార్డు కచ్చితంగా అమాలుచేయాలనీ డిమాండ్ చేశారు. ఇచ్చి న 6 గ్యారెంటీలను నెరవేర్చిన తరువాత స్థానిక ఎలక్షన్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడించాలని కోరారు.

# బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడం తగదు

**బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్**

**జడ్చర్ల, అక్టోబర్ 6 (జనంసాక్షి):**
బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకోవడం తగ్గదని, అడ్డుకోవాలని చూస్తే పోరాటం తప్పదని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘం జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాసులు అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో సోమవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, రజక సంఘం జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ 9 తీసుకరావడాన్ని వ్యతిరేకిస్తు మాధవ రెడ్డి హైకోర్టులో వేసిన పిటిషన్ తీర్పు 8 తారీకుకు వాయిదా ఉండగానే ఈ నెల 4వ తేదిన సుప్రీం కోర్ట్ లో గోపాల్ రెడ్డి వేసిన



పిటిషన్ ను సుప్రీం కోర్ట్ కొట్టి వేయడాన్ని బీసీ జాగృతి సేన తరపున స్వాగతిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. 8వ తేదీన హైకోర్టులో కూడా 42 శాతం రిజర్వేషన్ లకు తీర్పు అనుకూలంగానే వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. 75 సంవత్సరాలుగా వార్డు మెంబెర్ నుంచి పార్లమెంటు మెంబర్ వరకు 60 శాతం పైగా స్థానాలను అగ్రకులాల వారే కైవసం చేసుకొని బీసీలకు అన్యాయం చేశారని, బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని చూస్తే బీసీలు తరిమికొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఫకీర్ హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా, బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, మండల సహాయ కార్యదర్శి, చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు భీమ్ రాజు, శివ శంకర్, నాగేష్, మహేష్ పాల్గొన్నారు.

# రోటవేటర్‌లో ఇరుక్కొని వ్యక్తి మృతి

**రేవల్లి అక్టోబర్ 06 (జనంసాక్షి) :**
ట్రాక్టర్‌తో పొలంలో రోటవేటర్ పనిచేయడానికి వెళ్లి రోటవేటర్ లో ఇరు క్కుపోయి



వ్యక్తి మృతి చెందిన ఘటన ఏదుట్ల గ్రామంలో చోటుచేసుకుంది. గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాన్ గల్ మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన అగ్గి రాముడు కొడుకు ఎజ్జు రాజ్ కుమార్ (29) గోపాల్ పెట్ మండలంలోని ఏదుట్ల గ్రామానికి చెందిన సంకేట్ల పరశురాముడు, అదే గ్రామా నికి చెందిన సూగూరు సాయి కృష్ణ పొలాన్ని ముగ్గురు కలిసి కౌలుకు వ్యవసాయం చేయుచున్నారు. ఆదివారం తేదీ 05-10-2025 రోజున ఎజ్జు రాజ్ కుమార్, సంకేం ట్ల పరశురాముడు ట్రాక్టర్‌తో పొలంలో రోటవేటర్ చేయ డానికి వెళ్లారు. రాజ్ కుమార్ రోటవేటర్ యొక్క బ్లేడ్ని టైట్ చేయుచుండగా పరశు రాముడు నిర్లక్ష్యంగా ట్రాక్టర్ ముందుకు నడిపించడంతో రాజ్ కుమార్ రోటవేటర్‌లో పడి చనిపోయాడు. మృతుడు రాజ్ కుమార్‌కు 8 నెలల క్రితం వివాహం జరిగింది. మృతుని తండ్రి అగ్గి రాముడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు గోపాల్‌పేట్ ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

**వీపనగండ్ల,అక్టోబర్ 6 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో డాక్టర్



హరీష్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎత్తు బరువులను, రక్త పరీక్షలను పరీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు బయట లభించే జింక్ ఫుడ్ ఆహారాన్ని తినవద్దని, చేతులు శుభ్రంగా కడుక్కొని ఇంటి ఆహారాన్ని తినాలని సలహా ఇచ్చారు. రక్తం తక్కువగా ఉన్న విద్యార్థులు బలమైన ఐరన్ ఆహారాన్ని తీసుకోవాలని సలహా ఇచ్చారు.విద్యార్థులు ఉదయం పూట యోగ, క్రీడలు అలవాటు చేసుకోవాలని సలహా ఇచ్చారు. అనారోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులు సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెళ్లాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, హెల్త్ అసిస్టెంట్ స్వప్న, ఏఎన్ఎం ఉమా, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎంపీటీసీ ఆశవాహుల వినతుల స్వీకరణ



**రాజాపూర్, అక్టోబర్ 6 (జనంసాక్షి) :** రాజాపూర్ మండల కేంద్రంలో, రంగారెడ్డిగూడ ఎంపీటీసీ సెగ్మెంట్లో ఆశావాహుల అభ్యర్థుల ఎంపికపై ఎన్నికల సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. రాజాపూర్, రంగారెడ్డి గూడ, గుండ్ల పొట్లపలి, సింగమ్మ గూడ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎంపీటీసీ ఆశావాహుల అభ్యర్థుల నుండి వినతులను స్వీకరించడం జరిగింది. 5 మెన్ కమిటీ సభ్యులు సేకరించిన ఎంపీటీసీ అభ్యర్థుల పూర్తి వివరాలను డీసీసీ పిసీసీ కి పంపించడం జరుగుతుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 5 మెన్ కమిటీ సభ్యులు ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, విస్లావత్ శ్రీనివాసులు నాయక్, లక్ష్మయ్య, మేకల శ్రీశైలం యాదవ్, రమేష్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ రమణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గోపీనాథ్ నాయక్, మైపాల్ రెడ్డి లక్ష్మీ నారాయణ గౌడ్, సాయి, రాములు గౌడ్,సంజీవ, నారాయణ, రేఖ్య నాయక్, బాలాంజన్, రాము, శంకరయ్య,లక్ష్మణ్ నాయక్, శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని స్థానాలకు పోటీ చేస్తాం

**భాజపా రాష్ట్ర నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 6 జనం సాక్షి**
స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేస్తామని,భాజపా రాష్ట్ర నాయకులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సంస్థలఎన్నికల అభ్యర్థుల ఎంపికలో భాగంగా పెద్దమందడి మండలం మోజర్ల, పాము రెడ్డి పల్లి ఎంపీటీసీ స్థానాల కు అభ్యర్థుల ఎంపిక కార్యక్ర మానికి బీజేపీ పార్టీ ప్రత్యేక పరిశీలకులుగా మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి హాజరయ్యారు. పురుషోత్తం రెడ్డి, మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని ఎంపీటీసీలకు అభ్యర్థులను, ఎంపిక చేసి పెద్దమందడి మండలాన్ని బిజెపి పార్టీ జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకుంటామని, నమ్మకాన్ని వ్యక్త పరిచారు. కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రజాక్షేత్రంలోనికి వెళ్లలేని, నిస్సాయ స్థితిలో ఉన్నందు నా ,ఆ పార్టీ పట్ల ప్రజలు బాగా వ్యతిరేకతతో ఉన్నారన్నారు. భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి ప్రజలు సుముఖంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకులు, ఎంపీటీసీ ఎన్నికల కన్వీనర్ బచ్చు రాము, ఎంపీటీసీ ఎన్నికల స్థానిక కన్వీనర్ కే తిరుపతయ్య, సీనియర్ నాయకులు శివారెడ్డి, అశ్విని రాధమ్మ, జనరల్ సెక్రెటరీస్ దత్తాత్రేయ రెడ్డి,చిన్నకోడి రాముడు, ఎస్ మధు, సి యాదయ్య, శ్రీ రాములు డి.రాంనరేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.



# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

## నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పి నోముల వెంకటేశ్వర్లు

**నాగర్ కర్నూల్, అక్టోబర్ 6(జనంసాక్షి):** మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి స్కూల్‌లో కాలేజీలలో మరియు గ్రామాలకు వెళ్లి మహిళలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పిస్తున్న నాగర్ కర్నూల్ జిల్లా షీటీమ్ బృందాలు, బాలికలు/మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే, ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712657676 కాల్ చేయాలి. నాగర్ కర్నూల్ జిల్లాలోని షీటీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్స్ అధికారులు మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా కల్పిస్తున్నారు. జిల్లాలోని హాట్స్పాట్ ప్రదేశాల వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా మహిళలు, యువతులు, బాలికలు ఆకతాయిల వలన గానీ, మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్ల యితే నిర్భయంగా షి టీమ్ పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా అడిషనల్ ఎస్పీ నోముల వెంకటేశ్వర్లు విడుదల



చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీటీమ్స్,యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీటీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 18 అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాద్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిదంగా ఎవరితోనైనా ఇబ్బందులకు గురైనట్లు భావిస్తే షి టీమ్ సంప్రదించాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అమ్మాయిలను ఎలాంటి ఇబందికి గురి చేసినా, పట్టుబడితే చర్యలు తప్పవని తెలిపారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

**మక్తల్, అక్టోబర్ 06 (జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ మక్తల్ బీమా ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యాంజనే యులు తెలిపారు. డిస్టిక్ విజన్ చైర్మన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో దాదాపు 60 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్సలు అవసరమైన 30 మందిని పాలమూరు కంటి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ మక్తల్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు వేలాదిమంది కంటి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ అంజన్ ప్రసాద్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ మామిళ్ళ పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు డివి చారి, అంబాదాస్ రావు, కట్టా వెంకటేష్, మఠం వాదిరాజ్, కంటి వైద్య నిపుణులు జ్యోతి, సిబ్బంది ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6(జనం సాక్షి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలిచి సత్తా చాటాలని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్.సదాశివ రెడ్డి అన్నారు.సోమవారం నారాయణపేట మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి ఆదేశాలతో సివిఆర్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పతకాలను ప్రజలకు వివరించి అత్యధికంగా ఎంపిటిసి లు,సర్పంచులు గెలుచుకోవడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరారు. అనంతరం ఎంపీటీ సీ,సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాలకు పోటీ చేయాలను కున్న ఆశావహులు వాళ్ళ పేర్లను నమోదు చేసుకున్నా రు. ఈ పేర్లను పార్టీ సర్వే చేయించి తుది జాబితా విడుదల చేస్తారని శివ రెడ్డి తెలిపారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కోట్ల రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, టౌన్ ప్రెసిడెంట్ సలీం, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, వెంకటయ్య, ఆర్టీఏ మెంబర్ పోశాల్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య

**- తాగుడుకు డబ్బులు ఇవ్వలేదని భార్యతో గొడవ**

**రేవల్లి, అక్టోబర్ 06 (జనంసాక్షి)**



తాగడానికి తన భార్య డబ్బులు ఇవ్వలేదని గ్రామ సమీపంలో గల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన గోపాల్ పేట్ మండలంలోని తాడిపత్రి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల మేరకు తాడిపర్తి గ్రామానికి చెందిన పిచ్చగుంట్ల రాముడు తండ్రి పోషన్న, వయసు 40 సంవత్సరాలు. ఆదివారం రాత్రి రాముడు త్రాగడానికి భార్య సువర్ణను డబ్బులు అడిగితే ఇవ్వలేదని భార్య సువర్ణతో గొడవ పడి రాత్రి ఇంట్లో అందరు పడుకున్న సమయంలో ఇంట్లో చెప్పకుండా తాగిన మైకంలో తాడిపత్రి గ్రామ సమీపంలో గల చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం గ్రామస్తులు గమనించి చెరువు కట్టమీద బట్టలు, చెప్పులు కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బందితో కలిసి మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**- డీఎస్పీ ఎన్ లింగయ్య**




**నారాయణపేట అక్టోబర్ 6(జనం సాక్షి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డిఎస్పీ ఎన్ లింగయ్య అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం నారాయణపేట డీఎస్పీ కార్యాలయంలో ఆ యన జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ముగ్గు రితో ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదు లపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి విన తులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం అందే విధంగా చూడడం జరుగు తోందని డీఎస్పీ తెలిపారు. పోలీస్ స్టేషన్ కి, పై ఆఫీసులకి వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తులని తీసుకురా వద్దని బాధితులు మాత్రమే నేరుగా వచ్చి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని తెలిపారు.

## పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి**

**నారాయణపేట అక్టోబర్ 6 (జనం సాక్షి):**



నారాయణపేట మండలంలో వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారం భించాలని మండల బిజెపి అధ్యక్షులు జ్యోతి సాయిబన్న ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ సారి భారీ వర్షాలకు పత్తి పంట పూర్తిగా దెబ్బ తిందని మిగిలిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. పత్తి రైతు వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని దిగుబడిలేక నష్టపోయారని అన్నారు. మిగిలిన పంటను అయినా మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పత్తి రైతులను ఆదుకోవడం కోసం పంట నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు.

## స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం శిక్షణ



**వీపనగండ్ల అక్టోబర్ 6 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక ఎన్నికల ఎంపిటిసి నిర్వాహన కోసం మండల ప్రజా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి నిర్వాహకులుగా బోరెల్లి వెంకటేష్, శంభు జితేంద్ర గౌడ్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, విధులు ఎలా నిర్వర్తించాలి, ఓటర్ల దగ్గర ఉండి గుర్తింపు కార్డు ఎలా చూడాలి ఒంటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వరలక్ష్మి, ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, విద్యాధికారి నరసింహ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, సి ఆర్ పి వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ జాతీయ మహా సభల్లో పేట తపస్ నాయకులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6(జనం సాక్షి)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అను బంధ జాతీయ ఉపాధ్యాయ సంఘం ఏబిఆర్ఎస్ఎం జాతీయ మహాసభలు 5,6,7 తేదీలల్లో రాజస్థాన్ రాజధాని జైపూర్ యందు కొనసాగుతు న్నాయి.ఈ మహాసభలకు నారాయణపేట జిల్లా తపస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లి కార్జున్, జిల్లా కోశాధికారి కిషో ర్ కుమార్, మక్తల్ మండల అధ్యక్షుడు రవీందర్ పాల్గొ న్నారు.ఈ మహాసభలో నూతన జాతీయ విద్యా విధానం,ఉత్తమ ఉపాధ్యా యుడు,విలువలతో కూడిన విద్య, పాఠశాలల వికాసము అనే అంశాలపై చర్చించగా దేశంలోని ప్రతి బడులలో ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని,అన్నీ రకాల మౌలి క సౌకర్యాలు కల్పించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తీర్మానం చేశారు.





## వీరన్నపేట మాజీ ఎంపీటీసీ పోకల వెంకటేశ్వర్లు మృతి

**- ఆర్థిక సహాయం చేసిన టిపిసిసి అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి**

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 06 :** వీరన్న పేట మాజీ ఎంపీటీసీ పోకల వెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న టిపిసిసి అధికార ప్రతినిధి మొగుళ్ల రాజిరెడ్డి 30 వేల ఆర్థిక సహాయం అందించారు. సోమవారం మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం తో కలిసి గ్రామంలో పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోకల వెంకటేశ్వర్లు తన రాజకీయ ప్రస్థానాన్ని కాంగ్రెస్ పార్టీలోని మొదలుపెట్టి తుది వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారని, ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. నివాళులర్పించిన వారిలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగ రావు, చేర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, చేర్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొమ్మురవి, చేర్యాల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆది శ్రీనువాసు, ఆకునూరు మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణు గోపాల్, వీరన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు సూర్ణ శ్రీకాంత్, మైనార్టీ నాయకులు కలీం పాషా, చేర్యాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలయ్ బలయ్ కార్యక్రమానికి తరలి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**రేగోడ్, అక్టోబర్06 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలోని గురుకృప ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి రేగోడు మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరిగిందని మండల బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సుంకే రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించడం జరిగిందని కార్యక్రమానికి మాజీ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

## ఫసల్ బీమా అమలు చేయకుండా రైతులను ముంచుతున్న సర్కార్

**మల్దకల్ అక్టోబర్ 6 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోనిబీజేపీ మండలపార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటపొలాలను సోమవారం సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామచంద్రారెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఎన్నో బుటకపు హామీలు ఇచ్చి గద్దెను ఎక్కి కొన్ని హామీలు తప్ప ప్రధాన హామీలు అమలు చేయకుండా ప్రజలను రైతులను మోసం చేశాడని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టత్మకంగా దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పతకం ద్వారా రైతులందరికి అన్ని పంటలకు తక్కువ ప్రీమియం తో ఎక్కవ భీమా పథకం ప్రవేశపెట్టడంజరిగింది. ఈ పథకంవలన అధికవర్షాలకు, వర్షాలు తక్కువ వైన ఏ ఇతర ప్రకృతి వైపరీత్యాలవలన పంటనష్టం జరిగేతే ఈ పథకం ద్వారా పూర్తిగా నష్టం పరిహారం అందుతుందనిఅన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఉప అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి,నల్లరెడ్డి,రాముడు, నాగరాజు, తిమ్మన్న, రెడ్డెప్ప,వాసురెడ్డి,మురళిధర్ రెడ్డి,కృష్ణారెడ్డి, శివప్రసాద్,వెంకటేష్, తిమ్మప్ప,రాజశేఖర్, తిమ్మారెడ్డి,సాయినాథ్ రెడ్డి, ప్రతాప్, గోకారి,రామకృష్ణ, నర్సింహా,ఎద్దులగోకారి, రఘు,రఘుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సత్వర న్యాయం జరిగేలా చూడాలి

**- గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు**



**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 6 (జనం సాక్షి) :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహి ంచే గ్రీవెన్స్ డేలో బాగంగా సోమవారము జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 అర్జీలను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పరిశీలించారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ నేరుగా మా ట్లాడి వారి సమస్యలను తెలుసు కొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదు లపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 6,గొడవకు సంబంధించి 1, కొడుకులు పటించుకోవడంలేదని 1, ప్లాట్స్ కబ్జా కు సంబంధించి 2, డబ్బులు అప్పుగా తీసుకొని ఇవ్వడం లేదని 1,ఇతర అంశాలకు సంబం ధించి 1 ఫిర్యాదులు రావడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఉర్సు ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 6(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న తకీ బాబా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఖావాలి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మె ల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి, మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డిల ఆదేశాల మేరకు ఎమ్మెల్యే వ్యక్తి గత పి. ఏచిట్టెం.మాధవ్ రెడ్డి దర్గా ఉత్సవాల్లో పాల్గొని వారి తరపున చాదర్ (గలీఫె) పూలు సమర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా పిఠాధిపతి సయ్యద్ గయ సుద్దీన్ ఖాద్రి కాంగ్రెస్ పార్టీ నాయకులను, ఎమ్మెల్యే పి.ఏ చిట్టెం. మాధవ్ రెడ్డిలను ప్రత్యేకంగా పూలదండ, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం, సీనియర్ నాయకులు జి. సుధాకర్,గందే. చంద్ర కాంత్,మహిముద్ ఖురే షి,సతీష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మారుతీ,రహమాన్ చాంద్, హసనుద్దీన్,హైమద్ లాటి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన బస్వరాజ్ పాటిల్

**సంగారెడ్డి, అక్టోబర్ 6 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ రావును మునిపల్లి మండలంలోని కల్లపల్లి బేలూరు గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్ పాటిల్‌ను కలిశారు. సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం జోగిపేటలో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావును మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



## డిమాండ్ల సాధన కోసం సమ్మె

**మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 06 (జనం సాక్షి)**

తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవైజ్ వర్కర్స్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కి మహబూబ్ నగర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందించారు. వర్కర్స్ 12. 09.25 నుంచి డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. ప్రభుత్వం స్పందించడం లేదని..ప్రతిపక్ష నాయకులుగా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీవైజ్ వర్కర్స్ సమస్యను పార్టీ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు ప్రభుత్వం స్పందించి సమస్య పరిష్కరించే విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామని శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.



## ఎన్నికల పిఓ ఏపీఓలకు శిక్షణ



**మల్దకల్ అక్టోబర్ 6 (జనంసాక్షి) :** రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ, మండల ప్రాదేశిక,జిల్లా ప్రాదేశిక ఎన్నికలు 2025 సందర్భంగా మండల కేంద్రంలో రైతు వేదికలో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శిక్షణ కార్యక్రమంలో వెంకటయ్య టిఓటిగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంఈఓసురేష్,మండల పం చాయతీ అధికారి రాజశేఖర్, కార్యాలయపు సిబ్బంది, ఎంపిటీసీ ఎన్నికలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ప్రిసైడింగ్ అధికారులు 23,సహాయ ప్రిసైడింగ్ అధికారులు 60, ఎంపీటీసీ,జడ్పిటిసి రిటర్నింగ్ అధికారులు 6 హాజరయ్యారు.

## మేఘన్న అభయ హస్తం అందజేత



**రేవల్లి అక్టోబర్ 06 (జనంసాక్షి) :** ఏదుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బంకల మాషమ్మ భర్త మాషయ్య, 65 సంవత్స రాలు. ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జూపల్లి భాస్కర్ రావు ఉమ్మడి మండలాల ఇంచార్జ్ మంద సత్యశీల రెడ్డికి తెలియజేశారు. ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అభయస్తం ద్వారా చనిపోయిన మషమ్మ కుటుంబానికి 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి భాస్కర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కోర్టు భవనం ప్రజలకు అందుబాటులో ఉండాలి

## - మాజీ వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు మున్నూరు రవీందర్

**వనపర్తి టౌన్ అక్టోబర్ 6 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రంలో అందరికీ న్యాయ ఫలాలు అందించడమే, న్యాయ సంస్థ ముఖ్య ఉద్దేశమని, అలాంటి న్యాయస్థానాలు ప్రజలకు న్యాయ వాదులకు కోర్టు కక్షిదారులకు అందుబాటులో ఉండాలని వనపర్తి మాజీ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 5న మర్రికుంట నాగవరం గ్రామ శివారు మధ్యలో10ం2 నూతన కోర్టు భవనాలకు శంకుస్థాపన చేసిన కార్యక్రమం పై ఆయన స్పందించారు. వనపర్తి జిల్లా కేంద్రానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో నూతన కోర్టు భవనం నిర్మించడం వల్ల పేద ప్రజలకు పెను భారంగా మారుతుందని రావడానికి పోవడానికి ప్రజలకు అసౌకర్యంగా ఉందని ఆయన అన్నారు. న్యాయం కోసం న్యాయస్థానాల కేసు కోసం వృద్ధులు కూడా వస్తారని అంతేకాక తినడానికి తిండి లేని పేద ప్రజలు కూడా కోర్టుకు రాలేని దుస్థితి నెలకొంటుందని అన్నారు. ప్రస్తుతం వనపర్తి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న కోర్టు భవనం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఉన్నప్పటికీ చుట్టుముట్టు మొత్తం కలిపి 12 ఎకరాల స్థలం వనపర్తి నడి రోడ్డుపై నడి ఒడ్డుపై అందరికీ సౌకర్యంగా ఉన్న ఈ కోర్టు భవనం ఆవరణలో నిర్మించాలని గతంలోనే ఎన్నోసార్లు వినతి పత్రం







కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో వనపర్తి ఎమ్మెల్యే కూడా స్పందిస్తూ కోర్టు భవనం నిర్మాణం ఇదే ప్రాంతంలో చేయడానికి న్యాయమూర్తులు స్పందిస్తే తాను కూడా దానికి సుముఖంగా ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపిన విషయానికి గుర్తు చేశారు. ఇంత విశాలమైన స్థలం ఇక్కడ ఉన్నప్పటికీ కోర్టు భవనం ఇక్కడ నిర్మించకుండా నాగవరం గ్రామ శివారు సర్వేనెంబర్ 200 లో దాదాపు 20 ఎకరాల ప్రభుత్వం భూమిలో నూతన కోర్టు భవనానికి శంకుస్థాపన చేయడం వల్ల ఉపయోగం లేదని అన్నారు. ఆ ప్రాంతంలో దాదాపు 2000 ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని ఎక్కడ కూడా ప్రైవేటు భూములు లేకపోవడం మూలంగా ఆ ప్రాంతం రాబోయే రోజుల్లో అభివృద్ధికి నోచుకోలేక పోతుందని అన్నారు. భవిష్యత్తు తరాల కోసం దృష్టిలో పెట్టుకుని నిర్మిస్తున్నట్లు చెప్పడంలో ఏమాత్రం నిజం లేదని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగంగా అభివృద్ధి చెందడానికి రాబోయే రోజుల్లో ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం వనపర్తి కోర్టులో వివిధ రకాల ఏడు కోర్టులు పనిచేస్తున్నాయని కొత్తగా ఏర్పాటు చేస్తున్న భవనంలో అదనంగా కోర్టు భవనాలు నిర్మించినా కూడా ఫలితం శూన్యమని అన్నారు. ప్రస్తుతం వనపర్తిలో కొనసాగుతున్న కోర్టు 1969లో ప్రారంభం అయ్యిందని తెలిపారు. వనపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాను 2009 నుంచి 2010 వరకు పని చేయడమే గాక ఆ తర్వాత 2019 నుంచి 2020 వరకు ఆ తర్వాత 2020 నుంచి 2021 వరకు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం కలిగిన సీనియర్ న్యాయవాదిగా తాను ఈ విషయాన్ని న్యాయవాదులకు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ తో పాటు పలువురు హైకోర్టు న్యాయమూర్తులకు ప్రజలకు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ విషయం పైన తేదీ 26 సెప్టెంబర్ 2025 ప్రకారం తెలంగాణ న్యాయ మూర్తులకు వినతి పత్రాన్ని కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర న్యాయమూర్తులు ఆలోచించి స్థానికంగా ఉన్న న్యాయవాదులు రాజకీయ నాయకులు ప్రజల సూచనలను దృష్టిలో పెట్టుకొని నూతనంగా నిర్మిస్తున్న కోర్టు భవన నిర్మాణం పై పునరాలోచన చేసుకోవాలని మున్నూరు రవీందర్ సూచించారు. అందరికీ అందుబాటులో కోర్టు భవనం ఉండాలని అందమైన భవనం అందుబాటులో లేకపోవడం బాధాకరమని ఆయన విచారణ వ్యక్తం చేశారు.

# చికెన్ దుకాణం ఘర్షణ యువకుడి మరణానికి దారి..

**పాపన్నపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి) :**
ఘర్షణ యువకుడి మరణానికి దారితీసిన సంఘటన మెదక్ జిల్లాలో ఆదివారం అర్ధరాత్రి వెలుగు చూసింది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన శేరి మహబూబ్ (35) టైర్ పంక్చర్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తు న్నాడు. ఇతని సోదరి సుల్తానా ఏడుపాయల వద్ద చికెన్ దుకాణం నిర్వహి స్తున్నారు. సుల్తానా దుకాణం పక్కన నాగ్సాన్ పల్లి గ్రామానికి చెందిన చాకలి విఠల్ సైతం చికెన్ దుకాణం నిర్వహిస్తున్నారు. కాగా గత కొన్ని రోజులుగా విఠల్‌కు వీరితో దుకాణం గిరాకీ విషయంలో తరచూ గొడవలు జరుగుతు న్నాయి. ఈ క్రమంలో ఆదివారం రాత్రి సమయంలో సుల్తానా, మహబూబ్ భార్య రేష్మా దుకాణంలో ఉండగా విఠల్,రాజమణి, యాదగిరి, మహేష్ లు దుకాణం వద్దకు వచ్చి సుల్తానతో గొడవ పడుతున్నారు. దీంతో రేష్మా మహబూబ్ కి ఫోన్ చేసి విషయం తెలిపింది. విషయం తెలుసుకున్న మహబూబ్ అక్కడికి చేరుకోగానే విఠల్ తన భార్య రాజమణి, కుమారులు యాదగిరి,మహేష్ లు మహబూబ్ పై చేతులతో దాడి చేశారు. కింద పడేసి ఛాతిపై గుద్దుతూ తన్నారు. అడ్డుకోబోయిన వారిని సైతం కొట్టారు. గాయాలైన మహబూబ్ ను చికిత్స కోసం మెదక్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య రేష్మా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.



# పందుల కుక్కల బేడద నుండి ప్రజలను కాపాడండి

**అమరచింత, అక్టోబర్ 6 (జనం సాక్షి)**
అమరచింత మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం సమస్యలతో కూడిన వినతి. పత్రం తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ అజయ్ మాట్లాడుతూ 4వ వార్డులో పందుల బెడదతో తీవ్ర దుర్వసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు అనారోగ్యాల బారిన పడుతున్నారని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఐదో వార్డులో కుక్కల బెడద ఉండడంవల్ల ఇటీవల చాలామంది ప్రజలకు కుక్కలు కరవడంతో హాస్పిటల్ల చుట్టూ తిరిగి ఇబ్బందుల పాలవుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ




తీసుకొని నాలుగో వార్డులో పందులను ఐదో వార్డులు కుక్కలను ఆ యొక్క ప్రాంతాల నుంచి తరలించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని వారు విజ్ఞప్తి చేశారు. పందులు కుక్కల బెడదలతో దుర్వాసన రావడంతో ప్రజలు విపరీతమైన అనారోగ్య సమస్యలు. ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఆయా వార్డుల్లో రాత్రి వేళలో ప్రజలు తిరగాలంటేనే పందుల కుక్కల బెడదకు భయపడుతున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో కే యు పి ఎస్ మండల కార్యదర్శి ఎస్సీ అరుణ్ కుమార్. మండలనాయకులు ఎస్. విజయ్. ఎస్.సురేష్. ఏ నిషాంత్. అవాజ్ జిల్లా నాయకులు షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరణ

**పాపన్నపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి) :**
పాపన్నపేట మండల (ఏవో) వ్యవసాయ అధికారిగా ప్రత్తిగుడుపు శ్రీనివాస రాజు సోమవారం ఆ శాఖ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం పరిధి లోని తనికెళ్ల క్లస్టర్ (ఏఈవో) వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేసి ఆయన ఇక్కడికి పదోన్నతిపై వచ్చారు. ఇంతకు ముందు ఇక్కడ మండల వ్యవసాయ అధికారిగా పనిచేసిన నాగమాధురి మెదక్ జిల్లా కార్యాలయానికి వెళ్లారు.



## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయున్ని సన్మానించిన మండల విద్యాశాఖ




**కృష్ణ, అక్టోబర్ 6 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమా వేశంలో ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు అందుకున్న కున్సి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. నరసింహులకు మండల విద్యాధికారి నిజాముద్దీన్ కాంప్లెక్స్ అధికారులు గణేష్ సింగ్ , కిషోర్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి విజయలక్ష్మి పిఆర్టియు కృష్ణ మండల కార్యవర్గ సభ్యులు దండు శేఖర్ నల్లే శివరాజ్ యం.ఆర్.అజయ్ అనిల్ పాటిల్ వి.రామకృష్ణ పి.రాఘవేంద్ర పి.నరేందర్ నాగభూషణ్ ఈరన్న శ్రీనువాసులు, ఆశప్ప, విరుపాక్షప్ప, సూర్యకాంత్ జి.రమేష్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు శరణప్ప గంగాధర్ హనుమదాస్ ఉమేశ్వర్ రమేష్ అఖిల్ మోహన్ తదితరులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ కృష్ణా మండలంలో ఉన్నటువంటి పాఠశాలల్లో చక్కటి ప్రతిభగల ఉపాధ్యాయులు ఉండడం మన మండలానికి ఎంతో ప్రత్యేకతను తీసుకువస్తుందన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ఇష్టంగా పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిద్ధప్ప (అర్‌టీడీ) నరసింహులు మహ్మద్ ఇస్మాయిల్, మాధవి, ఉష శ్రీమతి శోభారాణి సిఅర్‌పి అమీన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు : ఎస్సై

**వీపనగండ్ల, అక్టోబర్ 6 (జనం సాక్షి).**
వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో వ్యవసాయ పొలాల సరిహద్దు పంచాయతీ ఒకరినొకరు విమర్శించుకుంటూ గొడవకు దారితీసింది అని స్థానిక ఎస్సై కె రాణి తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు స్థానిక కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ కే. రాణి మాట్లాడుతూ ఒకే గ్రామానికి చెందిన దేవరపాగ రాముడు, దేవరపాగ నగిరే స్వామి వ్యవసాయ పొలం దగ్గర సరిహద్దు పంచాయతీ తీవ్రంగా గొడవకు దారి తీసింది. అలాగే ఒకరి కొకరు దుర్భాషలాడుకుంటూ కొట్టుకోవడం జరిగిందని అన్నారు.





## వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా

**పాపన్నపేట, అక్టోబర్ 6 (జనంసాక్షి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. సోమవారం పౌర్ణమి పురస్కరించుకొని వనదుర్గా క్షేత్రంలో పల్లకీ సేవా వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకీ లో ప్రతిష్ఠించి వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు శంకర్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,పల్లకీ ఊరేగింపు కార్యక్ర మం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మాతను దర్శించుకున్నారు. రాజగోపురం వద్ద సందడి నెలకొంది. ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## లారీ ఢీకొని ఇద్దరు దుర్మరణం



**చారకొండ,అక్టోబర్ 06(జనంసాక్షి) :** దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ శివారులో లారీ బైక్‌ని ఢీ కొట్టడంతో మండల కేంద్రానికి చెందిన యువకుడు కోట్ర శివ ( 28) ఓ మహి ళకు లిఫ్టు ఇవ్వడంతో ఇద్దరు వ్యక్తులు దుర్మరణం చెందారు. స్థానికుల కథనం ప్రకారం దేవరకొండ నుండి చారకొండకు బైక్ పై వస్తుండగా ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే సందర్భంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించ బోయి అదుపుతప్పి లారీని కింద పడడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. డికి అమ్మానాన్న, ఇద్దరు అన్నలు, అక్క ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# పదవ తరగతి ప్రత్యేక తరగతుల వేళల మార్పుకై వినతి

**టిటియు విజ్ఞప్తి మేరకు స్పందించిన డీఈవో**

**టిటియు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్**



**సంగారెడ్డి, అక్టోబర్ 6 (జనం సాక్షి)** పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల వేళల మార్పుకై టిటియు నాయకులు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్ల కు విజ్ఞప్తి చేయగా సానుకూలంగా స్పందించినట్లు టిటియు జిల్లా అధ్యక్షులు పి. ప్రసాద్ తెలిపారు. సోమవారం సంగారెడ్డి విద్యాశాఖ కార్యాలయంలో నాయకులు డీఈవో కలిశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. పదవ తరగతి అత్యుత్తమ ఫలితాల సాధన కోసం ఈ నెల 6 నుండి ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు లోకల్ బాడీ ఎన్నికల ట్రైనింగ్ లలో పాల్గొనవలసి ఉన్నందున... సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డీఈవోను కోరడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన జిల్లా విద్యాధికారి సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల విధులలో పాల్గొనే ఉపాధ్యాయులు ఎవరైన మెడికల్ సమస్యలు ఉన్నట్లయితే, సరైన ఆధారాలతో వస్తే మినహాయింపు విషయమై పరిశీలిస్తామని తెలిపారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులలో హిందీని కూడా చేర్చాలని డీఈవో ను కోరడం జరిగిందన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి నందుకు టిటియు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిటియు ప్రధాన కార్యదర్శి శెట్టి రవికుమార్, జిల్లా సహధ్యక్షులు శంకర్, బట్టు నర్సింహా రాజు, జిల్లా కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం





**- పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి**

**- గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 6 (జనం సాక్షి)** గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా బాసు హనుమంతు నాయుడు హాజరై, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల వారు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. హామీల అమల్లో హస్తం పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయిలో బలంగా ఉన్నదని,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జడ్పీటీసీ,సర్పంచ్,ఎంపీటీసీల స్థానాలను దక్కించుకోవడం ఖాయమన్నారు. స్థానిక ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ వారి వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడగొట్టేందుకు ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,చిన్నపాడు ఆంజనేయులు, మోనేష్, శేఖర్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,సుభాష్ రంగారెడ్డి, సీ.కె.రంగన్న,మహదేవప్ప,చక్రిదర్ రెడ్డి,అల్లపాడు ప్రతాప్,జాంపల్లి భరత్ సింహారెడ్డి,పార్చర్ల హనుమన్న, అబ్రహాం, జాంపల్లి జనార్ధన్, తిరుమలేష్,గుంత సవరన్న,గుంత వెంకటేశ్వర్లు,రవీందర్ నాయుడు,రంగస్వామి,అంజి,రాము నర్సింహులు,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**వాగ్దానాలు నెరవేర్చడంలో విఫలం**

**అలయ్ బలయ్‌లో మాజీ మంత్రి హరీష్ రావు**





**సంగారెడ్డి, అక్టోబర్ 6 (జనం సాక్షి)** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండల కేంద్రంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అలయ్ బలయ్ కార్యక్రమానికి హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఆసరా పింఛన్ లు, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఇలా అన్ని హామీలను నెరవేర్చ కుండా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.

అలయ్ బలయ్ కార్యక్రమానికి ఆందోల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ,ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, రాహుల్ కిరణ్ చంటి, రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశికుమార్, వట్పల్లి నాయకులు వీరారెడ్డి, నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ
- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 6( జనం సాక్షి)**

ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమ వారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జిల్లాలోని సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, జడ్పీ టీసీ ఆర్ఓలు, ఎంపిటిసి ఆర్ఓలు, క్లస్టర్ అధికారులు, డిఎల్‌పిఓలు ఎంపీడీవోలు, తాసిల్దార్‌లు, ఎంపీఓలకు ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సమర్ధవంతంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను ఎంతో జాగ్రత్తగా, పూర్తి పారదర్శకంగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ జిల్లాలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలు రెండో విడతల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలలో, జడ్పిటిసి సభ్యుల నామినేషన్ల స్వీకరణ జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికలలో పోటీలో నిలబడే అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు అకౌంట్ ఖాతా ఎన్నికల నామినేషన్ల సమయంలో ఇవ్వాలని ఎన్నికల ఖర్చులు మొత్తం ఈ ఖాతా నుండే నిర్వహించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీల్లో ఉండే అభ్యర్థులపై వచ్చే పెయిడ్ ఆర్టికల్ వార్తలను ఎన్నికల సిబ్బంది సేకరించాలన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, అవి తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంకోచించకుండా పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.






**ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎస్పీ పంకజ్**

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుతో పాటు బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాల నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలింపు ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములకు తరలింపు స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు రూట్ల వారీగా సిబ్బందిని నియమించి ప్రశాంత వాతావరణంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ సాయి బాబా, ఆర్ఓలు, ఎంపీడీవోలు, తాసిల్దార్‌లు అధికారులు పాల్గొన్నారు.

# నేడు రామాయణ గ్రంథ సృష్టికర్త వాల్మీకి మహర్షి జయంతి

**మక్తల్, అక్టోబర్ 6 (జనంసాక్షి)**

మహా గ్రంథాలలో ఆది గ్రంథగా రామాయణం అధికవిగా వాల్మీకి మహర్షి అందరికీ తెలిసిందే. ఆది కవిగా రామాయణ మహా గ్రంథం సృష్టికర్త వాల్మీకి మహర్షి ఒకప్పుడు దారిదోపిడిలతో బందిపోటుగా అడవిలో క్రూర మృగాలను వేటాడే వాడు.నాటి రత్నాకరుడే వాల్మీకి మహర్షిగా అవతరించాడు. బోయవాడిగా అడవిలో క్రూర మృగాలను వేటాడుతూ దారిదోపిడి చేస్తూ కుటుంబాన్ని పోషించే రత్నాకరుడు నారద మహర్షి నుండి జీవిత సత్యాన్ని గ్రహించి వాల్మీకి మహర్షిగా అవతరించి రామాయణ మహా గ్రంథాన్ని రచించాడని ప్రతీతి. త్రేతా యుగంలో నైమిశారణ్యంలో అనేకమంది మునులు ఆశ్రమాలు ఏర్పరచుకొని నిష్టతో తపస్సు చేస్తుండేవారు. అందులోని ప్రచస్తాముడు అనే ముని కుమారుడు రత్నాకరుడు. ఒకరోజు అడవిలో ఆడుకుంటూ దారితప్పి ఎటు పోవాలో తెలియక భయంతో ఏడుస్తున్న రత్నాకరుడుని ఆ దారిలో ప్రయాణిస్తున్న ఓ వేటగాడు చూశాడు. ఆ ముని కుమారుడిని ఓదార్చి తనతో పాటు తీసుకుపోయిన బోయవాడు తన కొడుకుగా పెంచుకుంటాడు. తమ కుమారుడు అడవిలో ఎక్కువగా మృగాల బారినపడి మరణించి ఉంటారని భావించారు. బోయ వారి ఇంట పెరిగిన రత్నాకరుడు విలువిద్యలో ప్రావీణ్యం సంపాదించాడు. యుక్త వయసుకు వచ్చిన రత్నాకరుడికి ఒక కన్యతో వివాహం జరిపించారు. వీరికి ముగ్గురు సంతానం కలిగారు. వారితో పాటు తల్లిదండ్రులను పోషిం చడానికి సంపాదన చాలక రత్నాకరుడు దారిదోపిడీలు దొంగతనాలను వృత్తిగా చేసుకుని కొన్ని సందర్భాలలో బాటసారులను చంపడానికి కూడా వెనకాడే వాడు కాదు. అలాంటివాడు ఎంతోమందికి ఆదర్శప్రాయంగా నిలిచిన రామాయణ గ్రంథాన్ని ఎలా రాశాడో చూద్దాం. మన దేశం వేద భూమి. ఎందరో మసర్షుల ద్వారా మనకు అందినవే పురాణ ఇతిహాసాలు. అలాంటి గ్రంథాలలో ముందు వరుసలో ఉంటుంది వాల్మీకి మహర్షి రచించిన ఆదికావ్యం వాల్మీకి రామాయణం. వాల్మీకి రామాయణం గురించి వేరే చెప్పవలసిన పనిలేదు. కానీ ఆ కావ్యాన్ని రచించిన మహర్షి వాల్మీకి గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరం. ఒక బోయవాడు మహర్షిగా మారి ఆదికవిగా ప్రసిద్ధి చెంది రామాయణం మహా గ్రంథాన్ని వ్రాసి భావితరాల వారికి అందించిన భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటిన గొప్ప కవి వాల్మీకి మహర్షి. రామాయణంలోని ఉత్తరఖాండాల్లో మనకి వాల్మీకి పూర్వ ఆశ్రమ జీవితం గురించి తెలుస్తుంది. ఆ కథనం ప్రకారం రత్నాకరుడు అనే అతడు ఒక బందిపోటు దొంగ. అడవిలో నివసిస్తూ బాటసారిలను చంపి వారి సొత్తును దోచుకుని జీవితం గడిపేవాడు. ఒకరోజు నారద మహర్షి సప్త మహా ఋషులు అటువైపుగా వస్తూ రత్నాకరుడి కంటపడ్డారు .వారిని కూడా దోచుకోబోగా నారదుడు ఆ దొంగను ఒక ప్రశ్న అడుగుతాడు. కుటుంబం కోసం చేసే ఈ దోపిడి ద్వారా వచ్చే పాపాన్ని మీ కుటుంబం కూడా పంచుకుంటుందా అని అడిగాడు. అవును అని ఆ దొంగ టక్కున సమాధానం చెప్తాడు. ఈ విషయాన్ని భార్యను అడిగి తెలుసుకోమని నారద మహర్షి చెబుతాడు .వారినీ అక్కడే ఉండమని చెప్పి రత్నాకరుడు తన భార్య పిల్లలనులు అడిగి వస్తానని అప్పటివరకు ఇక్కడి నుండి కదలకూడదు అని చెప్పి ఇంటికి వెళ్లి భార్యాపిల్లలను అడుగుతాడు. అందుకు పాపాన్ని పంచుకోవడానికి భార్యా పిల్లలు నిరాకరిస్తారు .తిరిగి వచ్చిన రత్నాకరుడు స్వాములు నా పాపం నాదేనని చెప్తాడు. వారిని పోషించడానికి నేను ఈ విధంగా చేయవలసి వచ్చింది నా తప్పు నాకు తెలిసి వచ్చింది. నన్ను క్షమించమని కోరుతాడు .నా పాపాలు తొలగిపోవడానికి మీరు ఏం చెబితే అది చేస్తానని అంటారు .రత్నాకరుడికి ఆ విధంగా ఆత్మసాక్షాత్కారం లభిస్తుంది. నారదుడిని క్షమాపణ కోరి జీవిత సత్యాన్ని రత్నాకరుడు గ్రహిస్తాడు. అప్పుడు నారదుడు రత్నాకరుడుకి భగవత్ భక్తిని నేర్పడానికి ప్రయత్నిస్తాడు. రామ అని పలకమని చెప్పగా దొంగ అయినటువంటి రత్నకడు రామా అని పలకమంటే రామా అనే పదాన్ని పలకలేక పోతాడు. చాలా సేపు ప్రయత్నించిన అతని నుండి రామ అనే మాట రాకపోవడంతో అప్పుడు నారదుడు మర అనే పదే పదే చెప్పమని ఆ విధంగా రామ మంత్రాన్ని వాల్మీకి మహర్షికి ఉపదేశిస్తాడు. ఉపదేశం పొందిన రత్నాకరుడు అక్కడే తపస్సుకు కూర్చుంటాడు. అతని చుట్టూ చీమలు పుట్టలు తయారు సుకున్న చలించకుండా తపస్సును ఆచరిస్తాడు. చాలా కాలం తపస్సు చేశాక బ్రహ్మ నారాదాది సప్త ఋషులు రత్నాకరుడి తపస్సుకు మెచ్చి ఆకాశవాణి ద్వారా తపసంపన్నం గురించి తెలియజేస్తూ వాల్మీకి అనే పేరుతో నామకరణం చేసి నూతన జీవితాన్ని ఏ విధంగా గడపాలో రత్నాకరుడికి ఉపదేశిస్తారు. వాల్మీకం అనగా పుట్ట అని అర్థం. వాల్మీకం నుంచి ఉద్భవించిన వాడు కాబట్టి రత్నాకరుడు కాస్త వాల్మీకి అయ్యాడు .ఈ విధంగా వాల్మీకి గా మారిన రత్నాకరుడు రామాయణ మహా గ్రంథాన్ని రచించాడు. వేదాలలో మొదటి గ్రంథంగా ,ఆదికవిగా వాల్మీకి మహర్షి గంతంగా రామాయణం నిలిచిపోయింది .బోయవాడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా రామాయణ గ్రంథాన్ని రచించి మానవ జీవన విధానాన్ని అందించిన మహోన్నతుడిగా నిలిచిపోయాడు. వాల్మీకి శ్రీరామచంద్రుడు అరణ్యవాసం వెళ్ళిన సమయంలో వాల్మీకి ఆశ్రమంలోనే సీతాదేవి లవకుశ లకు జన్మనిచ్చిన సంఘటన తెలిసిందే. అలా వాల్మీకి మహర్షిగా ప్రసిద్ధి చెందిన ఆయన అశ్వీయుజ పౌర్ణమి సందర్భంగా (ఈనెల 7న)ప్రతి ఏటా వాల్మీకి జయంతి దేశవ్యాప్తంగా జరగనుంది.

